

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 2 ఫిబ్రవరి 2026 — పేజీలు 8





## కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష

**మంత్రి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 3 ఏళ్లు అయిన సందర్భంగా రూపొందించిన పాటను విడుదల చేసిన సీఎం చంద్రబాబు**

**కుప్పం నియోజకవర్గంలో 150 చెరువులను నింపినందుకు సమావేశంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ శ్రీకాంత్**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ మూడు రోజుల పర్యటనలు భాగంగా నియోజవర్గ పార్టీ కార్యకర్తలతో శాంతిపురంమండలం తొలిచి నాయనపల్లి వద్ద సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కుప్పంలో 100 శాతం స్ట్రైక్‌రేట్‌తో పని చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. అనంతరం చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి మాట్లాడుతూ నేను చేసిన పనిని గుర్తించి తనకు పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపి, కుప్పంలో ఉంటే పేదరికం ఉండదనే రీతిలో సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఫ్లెక్సీలు కట్టకున్నా, బ్యానర్లు వేయకున్నా పార్టీ కోసం పని చేసిన తనకష్టాన్నిఅధినాయకత్వం గుర్తించిందంటూ షణ్ముఖరెడ్డి భావోద్వేగంతో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ గతంలోనూ, ఇప్పుడుకుప్పంలో ప్రారంభించిన కార్యక్రమాలనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నాం. కార్యకర్తలు కష్టపడి, నిబద్ధతతో పని చేయడంతో షణ్ముఖ రెడ్డికి

మిగతా 8లో

### పదిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు

# వందరోజుల ప్రణాళిక






**రోజుకో పాఠ్యాంశంపై రెమిడియల్ తరగతులు**

**రైజింగ్ స్టార్స్ అండ్ షైనింగ్ స్టార్స్ పేరుతో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు**

**2025 డిసెంబర్ నుంచి 2026మార్చి 15 వరకు వందరోజుల యాక్షన్ ప్లాన్**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి విద్యార్థుల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి 06-12-2025 నుండి 15-03-2026 వరకు 100రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పాఠశాల విద్యాశాఖ రూపొందించింది. "రైజింగ్‌స్టార్స్ అండ్ షైనింగ్ స్టార్స్" పేరుతో, విద్యార్థులఅభ్యసన సామర్థ్యాలను పెంచడం, పరీక్షల భయాన్ని పోగొట్టడం, పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించడం దీని ముఖ్య ఉద్దేశం. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు రోజుకో పాఠ్యాంశంపై రెమిడియల్ తరగతులు నిర్వహిస్తారు. 9.15 నుంచి 4గంటలవరకు నాలుగుపాఠ్యాంశాలపై తరగతులు నిర్వహిస్తారు. సాయంత్రం పాఠశాల పనివేళల అనంతరం 4 నుంచి 5 గంటల వరకు రోజుకో పాఠ్యాంశంపై అసైన్మెంట్ తరగతి నిర్వహిస్తారు. జనవరి 5 నుంచి ఫార్మేటివ్ అసైన్మెంట్-3 పరీక్షలు జరుగుతాయి. సంక్రాంతి సెలవుల్లో రోజుకు నాలుగుసబ్జెక్టులు విద్యార్థులు చదవాలి. ఫిబ్రవరి 26 నుంచి ప్రీఫైనల్ పరీక్షలు, మార్చి 2 నుంచి గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తారు. వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో

మిగతా 2లో

## వేడుకగా శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి

**5000 మందికి పైగా తీర్థాన్ని దర్శించిన భక్తులు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శేషాచల అడవుల్లోని పుణ్యతీర్థాల్లో ఒకటైన శ్రీరామకృష్ణతీర్థ ముక్కోటి ఆదివారం వేడుకగా జరిగింది. ప్రతిఏటా మాఘ మాసంలో పౌర్ణమినాడు శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. రామకృష్ణ మహర్షి తపోబలంతో ఈ పుణ్య తీర్థాన్ని సృష్టించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది.



శ్రీవారి ఆలయం నుంచి అర్చక సిబ్బంది మంత్రోచ్చారణ చేసుకుంటూ ఊరేగింపుగా బయలుదేరి ఉదయం 11 గంటలకు శ్రీ రామకృష్ణ తీర్థానికి చేరుకున్నారు. అక్కడ కొలువై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. రామకృష్ణ తీర్థానికి వెళ్లే భక్తులకు పాపవినాశనం డ్యామ్ వద్ద పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర పొట్లాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను

మిగతా 8లో

## టీటీడీ ఈఓ అనిల్ కుమార్ బదిలీ

8లో



## స్వర్ణముఖి నదిలో ఆగమోక్తంగా త్రిశూల స్నానం

**దేవస్థానం ఈఓ, దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో స్వర్ణముఖి నది పుష్కరం కన్నులు పండువగా సాగింది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నదులకు పుష్కరాలు నిర్వహిస్తుంటారు. స్వర్ణముఖి నదికి ప్రతి ఏటా పుష్కరం నిర్వహించడం ఆనవాయితీ. ఈ పుష్కరాన్ని ఏటి ఉత్సవం, త్రిశూల స్నానం అని అంటారు. పుష్కరం సందర్భంగా శాస్త్రోక్తంగా సద్యోముక్తి వ్రతం, చక్రస్నానం, త్రిశూల స్నానం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పంచ మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. శ్రీస్వామి, అమ్మవారు, వినాయకస్వామి, సుబ్రమణ్యంస్వామి, చండికేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు స్వర్ణముఖి నదిలో ఘనంగా పుష్కర పూజలు నిర్వహించారు. పూజలు కోసం నదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేరు వద్ద వేదపండితులు పంచ మూర్తులకు శాస్త్రోక్తంగా సద్యోముక్తి వ్రతం చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం త్రిశూలానికి

మిగతా 8లో





## టీటీడీ ఈఓగా ముద్దాడ రవిచంద్ర

సీనియర్ ఐఎఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా కొనసాగుతూ టీటీడీ ఈఓగా ఫుల్ అడిషనల్ చార్జ్ బాధ్యతలు నిర్వ హిస్తారు.

## వైభవంగా పౌర్ణమి గరుడసేవ

8లో



# పదిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు వందరోజుల ప్రణాళిక

(మొదటిపేజీ తరువాయి)

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నారు.

**100 రోజుల విద్యా ప్రణాళిక ముఖ్య అంశాలు: పరీక్షల సిద్ధత...** విద్యార్థులను పరీక్షా సరళికి అలవాటు చేయడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం.

**ప్రణాళిక నిర్మాణం...** ఈ ప్రణాళికలో నాలుగు ప్రధాన విభాగాలు, రెమెడియల్ సెషన్లు, అసెస్‌మెంట్ కాలపరిమితులు ఉంటాయి. తరగతిగదుల మెరుగుదల, ప్రయోగశాలలు, పాఠ్యాంశాల సమర్థవంతమైన బోధనపై దృష్టి పెడతారు. ఈ 100 రోజుల కార్యక్రమం విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడానికి, వారి ప్రగతిని అంచనా వేయడానికి ఒక సమగ్రమైన వ్యూహం. 100రోజుల ప్రణాళికలో విద్యార్థులు అనేక సబ్జెక్టుల వారీగా మోడల్ పరీక్షలు రాయాలి, బ్లూప్రింట్ ఆధారంగా ముఖ్యమైన ప్రశ్నలను అధ్యాయాల వారీగా సవరించాలి. 100రోజుల కార్యక్రమంలో ఇచ్చిన ముఖ్యమైన ప్రశ్నతో పాటు, ఎపిఎస్ఈఆర్‌టి 10వతరగతి పాఠ్యపుస్తకాలను ఉపయోగించి అధ్యాయాల వారీగా తయారీని అనుసరించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పరీక్షలకు సంబంధించిన ఆందోళనను తొలగించడానికి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు వ్యూహాత్మక, సమర్థవంతమైనది. తయారీపై దృష్టి పెడుతుంది.

**వ్యక్తిగత శ్రద్ధతో కేంద్రీకృత తయారీ...** నెమ్మదిగా నేర్చుకునేవారు, అధిక సాధకులు ఇద్దరి అవసరాలను తీర్చడానికి, వ్యక్తిగత మద్దతును అందించడానికి ఉపాధ్యాయులకు తగినంత సమయం ఉంటుంది. విద్యార్థులు వారి స్వంత వేగంతో అభివృద్ధి చెందుతారు, వ్యక్తిగతీకరించిన శ్రద్ధ అధిక ప్రదర్శనకారులకు, మెరుగుదల అవసరమైన వారికి సహాయపడుతుంది.

**అదనపు తరగతుల ద్వారా అదనపు మద్దతు...** సిలబస్ సకాలంలో పూర్తయ్యేలా చూసుకోవడానికి అదనపు తరగతులు షెడ్యూల్ చేయబడతాయి, ఎస్ఎస్సీ రకం పరీక్ష ప్రశ్నలపై క్రమం తప్పకుండా సాధన చేస్తారు. ఇది విద్యార్థులు పరీక్షా సరళితో తమను తాము పరిచయం చేసుకోవడానికి, వారి పనితీరును మెరుగుపరచుకోవడానికి సహాయపడుతుంది.

**రోజువారీ అంచనాలు, అభిప్రాయం, నివారణ...** విద్యార్థుల పనితీరును అంచనా వేయడానికి రోజువారీ తరగతి పరీక్షలు నిర్వహించబడతాయి, ఉపాధ్యాయుల నుండి సకాలంలో అభిప్రాయం లభిస్తుంది. కొన్ని అంశాలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు స్థిరమైన అభివృద్ధి మరియు భావనలపై పట్టు సాధించడానికి వీలుగా రెమెడియల్ తరగతులు.

**ఎస్ఎస్‌సి బ్లూప్రింట్‌తో సమలేఖనం చేయబడిన ప్రీ-ఫైనల్, గ్రాండ్ టెస్ట్...** వాస్తవ పరీక్షా వాతావరణాన్ని అనుకరించడానికి ప్రీ-ఫైనల్, గ్రాండ్ పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ పరీక్షలు జనరల్ ఎగ్జామ్స్ డైరెక్టర్ విడుదల చేసిన బ్లూప్రింట్‌ను అనుసరిస్తాయి. ఇది అధికారిక ఎస్ఎస్‌సి పరీక్ష ఫార్మాట్‌కు అనుగుణంగా ఉంటుంది.

**పర్యవేక్షణ, జవాబుదారీతనం...** జిల్లా, మండల అధికారులు అన్ని పాఠశాలల్లో ఈ కార్యాచరణ ప్రణాళిక అమలు, పురోగతిని పర్యవేక్షిస్తారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు ఎప్పుడైనా వెరిఫికేషన్ కోసం మూల్యాంకనం చేసిన స్క్రిప్ట్‌లు, మార్కుల రికార్డులను నిర్వహించాలి. ఈ కార్యాచరణ ప్రణాళిక విజయవంతమవడానికి, ప్రభుత్వ నిర్వహణలోని అన్ని పాఠశాలలు డిసెంబర్ 1, 2024 నుండి మినహాయింపు లేకుండా పదవ తరగతి విద్యార్థులకు దీనిని అమలు చేయాలి. ఈ కార్యాచరణ ప్రణాళికలో అనేక కీలక కార్యకలాపాలు ఉన్నాయి. ఉపాధ్యాయులకు సమతుల్య పనిభారం సబ్జెక్ట్ వెయిటేజ్, అందుబాటులో ఉన్న సమయం ఆధారంగా ఉపాధ్యాయుల పనిభారాలు సమానంగా పంపిణీ చేయబడతాయి. స్లిప్ పరీక్షలు, మూల్యాంకనం రిఫ్లెక్షన్ సమయంలో అన్ని సబ్జెక్టు ఉపాధ్యాయులు స్లిప్ పరీక్షలు నిర్వహించాలి.

**సెషన్-4 సమయంలో ఫలితాలను మూల్యాంకనం చేసి చర్చించాలి...** పరిష్కార, మెరిట్-ఆధారిత వ్యూహాలు ఉపాధ్యాయులు స్లిప్ పరీక్ష ఫలితాలను విశ్లేషించి, నెమ్మదిగా నేర్చుకునేవారికి పరిష్కార తరగతులను అందించాలి, అదే సమయంలో అధిక పనితీరు కనబరిచే విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి మార్గనిర్దేశం చేయాలి.

**ప్రధానోపాధ్యాయుల బాధ్యత...** ఈ కార్యాచరణ ప్రణాళిక సజావుగా అమలయ్యేలా చూసుకోవడం ప్రధానోపాధ్యాయుల బాధ్యత, సబ్జెక్టు ఉపాధ్యాయుల సహకారంతో టైమ్ టేబుల్ సర్దుబాట్లు అంతరాయాలను నివారించడానికి, అన్ని తరగతులు సజావుగా జరిగేలా చూసుకోవడానికి ప్రధానోపాధ్యాయులు పాఠశాల టైమ్‌టేబుల్‌లో అవసరమైన సర్దుబాట్లు చేయాలి. ఆదివారం తరగతులు ఆదివారం తరగతులు సరైన భద్రతా చర్యలతో నిర్వహించబడతాయి. బాలికల భద్రత ముఖ్యంగా ఆదివారాల్లో బాలికల భద్రతను నిర్ధారించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఉపాధ్యాయులు అందరు విద్యార్థులు పాఠశాల నుండి సురక్షితంగా బయటకు వెళ్లేలా చూసుకోవాలి. తల్లిదండ్రుల కమ్యూనికేషన్ తల్లిదండ్రులకు పూర్తి షెడ్యూల్ గురించి ముందుగానే తెలియజేయాలి, అందులో రవాణా ఏర్పాట్లు, ఆదివారం తరగతులకు భోజన ఏర్పాట్లు మరియు వారి పిల్లలకు భద్రతా చర్యలు ఉంటాయి.

**ఉపాధ్యాయ అనుమతులు...** తప్పనిసరి అయితే తప్ప ఉపాధ్యాయులు తరగతులను మార్చుకోకూడదు. ఈ కాలంలో తరగతి మార్పిడి కోసం క్రమం తప్పకుండా అభ్యర్థనలు చేయడం నిషేధించబడింది. స్టడీ మెటీరియల్ ఎస్ఈఆర్‌టి సబ్జెక్టుల వారీగా ప్రశ్న బ్యాంక్ మాడ్యూల్‌ను విడుదల చేస్తుంది, దీనిని సిఎస్సి వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఉపాధ్యాయులు ఈ మెటీరియల్‌ను అనుసరించాలని సూచించారు. ఓపెన్-సోర్స్ యాక్సెస్ జిల్లా మరియు మండల విద్యా అధికారులకు ఓపెన్ సోర్స్ ఫార్మాట్‌లో ప్రశ్న బ్యాంక్ మాడ్యూల్ అందుబాటులో ఉంచుతారు. ఈ వందరోజుల ప్రణాళిక మార్గదర్శకాలను అనుసరించడం ద్వారా పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయవచ్చు.

## కుమ్మరిపాలెం బస్సుకు తప్పిన పెనుప్రమాదం

### రన్నింగ్‌లో డిష్ వైరు తగులుకొని బస్సు మీద పడ్డ విద్యుత్ వైర్లు, స్తంభం... విద్యుత్ సరఫరా లేకపోవడంతో తప్పిన ముప్పు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం కుమ్మరపాలెం రోడ్డులో ప్రయాణం అంటే నరకం. ప్రయాణం చేసే వాహనాలు, బస్సు ఎప్పుడు ఎక్కడ ఆగిపోతుందో, ఏ సమయంలో ఏం జరుగుతుందో గమ్యం చేరేంతవరకు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి. ఆదివారం ఉదయం కుమ్మరిపాలెం నుండి నాయుడుపేటకు వైపుకు బస్సు వెళుతున్న క్రమంలో కొత్తపాలెం వద్ద డిష్ వైరు తగులుకుని విద్యుత్ వైర్లు, స్తంభం పెద్ద శబ్దంతో బస్సు మీద పడ్డాయి. ఒక్కసారిగా శబ్దం రావడంతో ఏం జరిగిందోనన్న భయాందోళనలతో ప్రయాణికుల అరుపులు, కేకలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ ఏమి కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు బయట ప్రాంతాలలోని పలు హాస్టల్లలో చదువుకుంటున్నారు. ప్రతి ఆదివారం తల్లిదండ్రులు పిల్లలను చూసేందుకు వెళ్లే క్రమంలో బస్సులో మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. 140 మంది వరకు ప్రయాణికుల ఉన్నట్లు సమాచారం. విద్యుత్ సరఫరా ఉండి ఉంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఊహించుకుంటేనే భయమేస్తోంది. అసలే అతుకులు, గతుకులు రోడ్డు, బస్సు పరిస్థితి మరీ దారుణం, ఆపై ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడల్లా ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురికావాల్సి వస్తుంది. అంతరిక్షంలో అడుగు పెడుతూ, అత్యాధునిక హంగులతో అంతర్జాతీయ రహదారులను తలదన్నేలా, విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలు సైతం అభివృద్ధిలో దూసుకుపోతున్న ఈ రోజుల్లో చిట్టమూరు మండలం తీర ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించలేని పాలకులు, అధికారుల హామీలు నేటికీ నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. ఇకనైనా రోడ్డుకు మరమ్మతులు చేపట్టి, కరంటోళ్ల జనం బాట కార్యక్రమంలో నైనా వేలాడుతున్న విద్యుత్తు లైన్లను, కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి, డిష్ వైర్ల మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన



మండలంలోని మల్లాం సమీపంలో ఆదివారం జరిగింది. అందిన వివరాల మేరకు మల్లాం సమీపంలోని రొయ్యల గుంత వద్ద విగతజీవిగా పడి ఉన్న మృతదేహాన్ని చూసి రొయ్యల గుంత కాపల దారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానిక ఎస్సై నాగరాజు సంఘటన స్థలానికి వెళ్లి, పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు 35 నుంచి 40 సంవత్సరాల వయసు కలిగి, బ్లూ కలర్ టీషర్ట్, జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపిన ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మల్లాం రొయ్యలగుంతల వద్ద యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో దావాణంలా వ్యాపించడంతో చర్చనీయాంశమైంది.

## గాయపడిన విద్యార్థులను పరామర్శించిన ప్రభుత్వ విప్

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్. ఆర్. పురం మండలం క్షీరసముద్రం వద్ద జరిగిన స్కూల్ బస్సు లారీ ప్రమాదంలో గాయపడి వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎగువ ముద్దు కుప్పం హరిజనవాడకు చెందిన కుశాల్ కుమార్ మరియు తేజేశ్వన్ లను మరియు జిఎం. పురం గ్రామానికి చెందిన లతీఫ్ కుమార్‌ను డా. వి. ఎం. థామస్ కుటుంబ సభ్యులతో కలిసి పరామర్శించారు. గాయపడిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



ఈ ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు అవసరమైన అన్ని వైద్య ఖర్చులను ప్రభుత్వం పూర్తిగా భరిస్తుందని హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు త్వరగా కోలుకోవాలని థామస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి శాంతి రెడ్డి కుమారుడు రాహుల్ జీడి నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు.

## త్వరలో బలిజ భవన్ నిర్మాణానికి భూమి పూజ

### తిరుపతిలో ఏ పార్టీ పోటీ చేసిన బలిజలే ప్రాతినిధ్యం

### బలిజ భవన్ నిర్మాణానికి కోటి విరాళాలు

### స్థలాన్ని బాస్‌కు బదలాయించాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తే వచ్చే ఏడాదికల్లా బలిజి భవనం నిర్మాణానికి భూమి పూజ చేస్తామని చేస్తామని బలిజ అభ్యుదయ సేవా సమితి (బాస్) నాయకులు ఊకా విజయ్ కుమార్ తెలిపారు. తిరుచానూరు లోని శిల్పారామంలో ఆదివారం ఊకా విజయకుమార్ అధ్యక్షతన బలిజ అభ్యుదయ సేవా సమితి (బాస్) 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ ను ఏర్పాటు చేశారు. సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని మొదట జ్యోతి ప్రజ్వలన చేసి బలిజ, కాపు నేతలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ బలిజ భవన్ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని బాస్‌కు మొదలయించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కూటమి ప్రభుత్వం బలిజలకు అన్ని విధాలుగా సహకరిస్తోందని చెప్పారు. బలిజలు రాబోయే రోజులలో అన్ని రంగాలలో ముందు ఉండాలని కోరారు. బలిజ అభ్యుదయ సేవా సమితి నేత, రాష్ట్ర మౌలిక సదుపాయాల కార్పొరేషన్‌డైరెక్టర్ ఊకా విజయ్‌కుమార్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో 63 వేల మంది బలిజ ఓటర్లు ఉన్నారని, ఇక్కడ ఏ పార్టీ పోటీ చేసిన మన సత్తా ఏంటో నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తే వచ్చే ఏడాది వనభోజనాలు బలిజ భవన్‌లో ఏర్పాటు చేసే విధంగా, ఆ లోపు బలిజ భవనం నిర్మాణం పూర్తి చేసి తీరుతామని శబదం చేశారు. స్తలాన్ని కేటాయించి బాస్‌కు బదలాయించమని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలసి విన్నవించమని మంత్రి లోకేష్ ఇప్పటికే తమకు తెలిపారని పేర్కొన్నారు. రాబోయే రోజులలో బలిజ యువత బాస్‌ను ముందుండి నడిపించాల్సిన బాధ్యత వారిదేనన్నారు. బలిజలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు చదలవాడ కృష్ణమూర్తి, ఏఎస్ మనోహర్, మోహన్, చిత్తూరు మాజీ మేయర్ కటారి హేమలత, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, చిన్నంగారి రమణ, నాగభూషణం, సోమల సురేష్, కార్పొరేటర్ పొన్నాల చంద్ర, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ముని రామయ్య, బాస్ కార్యదర్శి సురేష్,

**బలిజ భవన్ నిర్మాణానికి కోటి విరాళాలు...** తిరుపతిలో బాలిజ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు 25 లక్షలు, బలిజ అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఊకా విజయ్ కుమార్ 25 లక్షలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు జెబీ శ్రీనివాస్, ప్రణీత్ కుమార్ చెరొక రూ. 25లక్షల చొప్పున విరాళాలను సభలో ప్రకటించారు. వీరితో పాటు మరికొంతమంది బలిజ సంఘం నేతలు విరాళాలను ప్రకటించారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో బలిజ, కాపు సంఘం నేతలు హాజరయ్యారు.





## ముఖ్యమంత్రిని కలిసిన మండల టీడీపీ నాయకులు

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** కుప్పంలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ను బైరెడ్డిపల్లి మండల మాజీ సర్పంచ్, ఎంపీపీ బి యస్ జయకుమార్, కృష్ణవేణి యునాయకుడు సాయి ప్రతాప్ గౌడు లు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి, ఈ -సైకిల్ పంపిణిలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించినందుకు సీఎం ని అభినందించారు.

## శిక్షణా తరగతులకు హాజరైన మండల టీడీపీ అధ్యక్షులు



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నందు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు బైరెడ్డిపల్లి టీడీపీ అధ్యక్షులు బి ఎం.కిషోర్ గౌడు పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతు లకు హాజరవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

## అంబటి వ్యాఖ్యలు ఖండించిన జనసేన నాయకులు



**గూడూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన వ్యాఖలు జుగుప్సాకరంగా ఉన్నాయని ఈ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ తీవ్రం గా ఖండించాలని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావ్ అన్నారు. గూడూరు జనసేనపార్టీ కార్యాల యంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిపై ప్రజాక్షేత్రంలో ఉన్న వ్యక్తులు ఇటువంటి భాష మాట్లాడటం చూసి రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. గూడూరు జనసేన పిఓసి కె.మోహన్ మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి రాజకీయా ల్లోకి వచ్చి ప్రజా సమస్య లపై పోరాడాలి తప్ప నోటికొచ్చిన బూతులు మాట్లాడితే రాష్ట్ర ప్రజలు సహించరన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు విజయ్, వంశీ, సుబాన్, వసంత్, షఫీ, సత్య పాల్గొన్నారు.

## ఇసుక తోడేళ్ల ఇష్టారాజ్యం



### యథేచ్ఛగా తవ్వకాలు. చోద్యంచూస్తున్న అధికారులు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** సామాన్యుల ఇసుక కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం దారిమళ్లుతోంది. నదీ పరీవాహక ప్రాంతానికి సంబంధించి చట్టం ఏం చెప్తుందో వినరు. తాము అనుకున్నదే శాసనం అన్నట్లుగా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. చిట్టమూరు మండల పరిధిలోని వాగులు, వంకలు, కాలువలు, నదుల నుండి నిబంధనలను తుంగలో తొక్కి ఇసుకను తవ్వేస్తున్నారు.ఎలాంటి చర్యలు లేకపోవ డంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. రేయింబవళ్లు ఇసుకను తోడేస్తున్నారు. ఇసుక వ్యాపారం నిత్యం మూడుపువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. అడిగిన వారిపై బెదిరిం పులు, దౌర్జన్యాలకు తెగబడుతున్నారు. చట్టాన్నీ, వనరులను కాపాడాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## అర్చకులు, పురోహితులకు పంచాంగములు అందచేత



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రవాసభారతీయులు రామి రెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, లావణ్య, మధు కిరణ్ రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో బాపట్ల జిల్లా అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో అద్దంకిలోని షిరిడీ సాయిబాబా కళ్యాణమండపంలో అర్చకులు, పురోహితులకు శ్రీ పరాభవ నామ సంవత్సరం రెండు రకముల పంచాంగములు, పాకెట్ క్యాలండర్‌లను బాపట్ల జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు మేడూరు జానకిరామ్, డాక్టర్ వినుకొండ శ్రీనివాసమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ముఖ్యఅతిథులు మాట్లాడుతూ హైందవ ధర్మంలో ప్రధానంగా ఉపయోగకరమైన ముహూర్తములు, శుభ, అశుభ కార్యక్రము లకు సమయాలను తెలియజేసే రెండు రకముల పంచాంగములు అందజేయడం దాతల దాతృత్వానికి నిదర్శనమన్నారు. దాతల కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతాచార్యులు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు లక్కరాజు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## అంబటి వ్యాఖ్యలపై తెలుగు తమ్ముళ్లు ఫైర్



**గూడూరు, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వాఖ్యలపై తెలుగుతమ్ముళ్లు ఆగ్రహంవ్యక్తం చేశారు. ఆది వారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో విలేకరుల సమావేశంలో సిగ్గు మాలిన రాజ కీయాలు అంటూ ఎద్దేవా చేశారు. ఆదివారం ఉదయం మాజీ మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా పార్టీ కార్యాలయం నిర్వహించి సమావేశంలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నాయకులు మాట్లాడుతూ మంత్రి స్థాయిలో పనిచేసి ముఖ్యమంత్రిని పట్టుకుని అసభ్యంగా మాట్లాడటం వైసిపి పార్టీకే చెల్లుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్‌రహీమ్, నరసింహులు, పట్టాభిరెడ్డి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, చంద్రమౌళినాయుడు, కొండా రామచంద్రారెడ్డి, వేముల సునీల్, పార్వతయ్య, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో జట్టుకు అర్హత సాధించిన తీర్థం విద్యార్థులు

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తీర్థం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, విద్యార్థులు రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహించనున్నారు. బి.గంగాధర్ 9వతరగతి, వి.యశ్వంతి 8వ తరగతి చదువుచున్న విద్యార్థులు 2026 జనవరి 22న ఎలూరు జిల్లా, ముందూరు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్-జూనియర్ ఖో-ఖో సెలెక్షన్ ట్రయల్స్ లో ఎంపికై, 35వ సబ్-జూనియర్ నేషనల్ ఖో-ఖో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఈ జాతీయస్థాయి పోటీలు హర్యానా రాష్ట్రం, కురుక్షేత్రలోని కేశవ్ పార్క్‌లో జరుగుతున్నాయి. ప్రస్తుతం జాతీయస్థాయి పోటీలు జరుగుతున్న సందర్భంలో, ఈరోజు ఆంధ్రప్రదేశ్ జట్టు హిమాచల్ ప్రదేశ్ జట్టుతో పోటీకి సిద్ధమైంది.







పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.లక్ష్మీపతి విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపారు శారీరక విద్యా ఉపాధ్యాయుడిగా ఉన్న ఎస్.అల్తాఫ్ విద్యార్థులకు నిరంతర శిక్షణ అంది స్తూ, వారికి అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నారు పాఠశాల తెలిపింది. ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రు లు బి.వెంకటేశు, వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ పిల్లల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చిన పాఠశాల, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపా రు. పాఠశాల నిర్వహణ కమిటీ, ఉపా ధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ మోహన్, గ్రామపెద్దలు గోవిందస్వామి, సీఆర్‌పీ షేక్ షబ్బుద్దీన్, అలాగే గ్రామ ప్రజలు విద్యార్థులను అభినందిస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ఎం.వి.రావు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**కోట, మేజర్‌న్యూస్:** రక్తదానం చేయండి ఆపదలో ఉన్న వారిని రక్షించండి అంటూ మెడిపల్స్ ఇంచార్జ్ ఎం సురేష్ బాబు, యుటిఎఫ్ నేతలు ఆవుల సుబ్బయ్య, మునికృష్ణయ్య ఎంవి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కోరారు. ఆదివారం కోట మండలం చెందోడు గ్రామంలో దివంగత ముప్పవరపు వెంకటేశ్వర రావు, ఆదిలక్ష్మి శ్రీఖజ్జాపకార్థం వారి పేరిట ఏర్పాటు అయిన ఎం వి రావు ఫౌండేషన్ 18వ వార్షికోత్సవశీ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తల సేమియా చిన్నారులకు రక్త కణాలు తగ్గి, ప్రాణాపాయ స్థితికి చేరుతు న్నారని అదేవిధంగా గర్భవతులు టైఫాయిడ్ ఇతర సమస్యలతో బాధపడేవారు రోడ్డు ప్రమాదాలకు లోనైన వారు మీరు చేసే రక్త దానం వారి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు రక్త దానం చేసినందుకు ముందుకు రావాలని గ్రామీణ ప్రాంతాల్లో వారం వారం ఎంవి.రావు ఫౌండేషన్ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామీణప్రాంత యువకులను చైతన్య పరుస్తున్నారని వారు ఎం.వి. రావు ఫౌండేషన్ నిర్వాహకులను కొనియాడారు.అనంతరం ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో యువత స్వచ్ఛందంగా పాల్గొన్నారు. రక్త దాతలకు ఫౌండేషన్ నిర్వాహకులు ప్లాస్కో సర్టిఫికెట్, జ్యూస్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీ.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామహల్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి ఫౌండేషన్ సిబ్బంది మెడిపల్స్ టెక్నీషియన్స్ రక్త దాతలు పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ తిరుపతి జిల్లా కన్వీనర్‌గా వంకా రమణయ్య



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** భారతీయ చైతన్య యువజన పార్టీ (బీసీవై) తిరుపతి జిల్లా కన్వీనర్‌గా చిట్టమూరు మాజీ జెడ్పీటీసీ, మండలంలోని మల్లాంకు చెందిన వంకా రమణయ్య ఎంపికయ్యారు. ఆమేరకు ఆది వారం భారతచైతన్య యునజనపార్టీ కేంద్ర కార్యాల యం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. బీసీ వర్గాల అభ్యున్నతి, హక్కులకోసం సుదీర్ఘకాలం అలు పెరుగని పోరాటాలు చేస్తున్న వంకా రమణయ్య బీసీవై పార్టీ తిరుపతి జిల్లా కన్వీనర్‌గా ఎన్నిక కావడంపై స్థానికులు, పలువురు హర్షం వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. తనపైన నమ్మకంతో పదవి కట్టబెట్టిన ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్‌కు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపిన వంకా రమణయ్య పార్టీ రాజ్యాంగం లక్ష్యాలు, నియమాలకు అనుగుణం గా పార్టీని జిల్లా స్థాయిలో బలోపేతం చేసి, పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బహుజన చైతన్యం యువజన పోరాటం దిశగా బాధ్యతగా పనిచేస్తా నని మేజర్‌న్యూస్ తెలిపారు.

## కోటలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**కోట, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలపై కోటలో ఆదివారం తెలుగు తమ్ముళ్లు ధర్నా దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పరంలోకి తీసుకెళ్తూ రాష్ట్ర అభివృద్ధి దేంగా ప్రజలు క్షేమంగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కష్టపడు



తుంటే వైఎస్ఆర్సిపి పార్టీ పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని తెలుగువారు ఆత్మగౌరాన్ని దెబ్బతీసేలా అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజానీకాన్ని నివ్వెర పోయేలా చేసేయని ఆయన అన్నారు రాంబాబు లాంటి వారిని ప్రజలు క్షమించరని వైఎస్ఆర్సిపి పార్టీ నీచమైన రాజకీయాలను వదలకపోతే ప్రజలు పాతాళానికి తొక్కేస్తారని రాబోయే రోజుల్లో ఒక్క సీటు కూడా రాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చిల్లకూరు దశరథ రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ కార్యదర్శి వాకా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి సిద్ధవరెడ్డి పోలమ్మ, కోట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి డా.తిరుమలశెట్టి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్, దార సురేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మీజూరు మధుబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి, మండల తెలుగు యువత అధ్యక్షులు సురేష్, మండల మైనార్టీ అధ్యక్షులు మస్తాన్ భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు నౌషాద్ భాష, నాయబ్ రసూల్, మద్రిపోలయ్య, తల్లం శ్రీనివాసులు, మిజూరు మల్లికార్జునరావు, చిట్టి, మోహన్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఊతం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ఊతం ఇచ్చేలా ఉందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో.. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు ప్రాజెక్టులకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా కేటాయింపులు చేయడం శుభ పరిణామం అన్నారు. డేటా సెంటర్లు, క్లౌడ్ స్టోరేజ్ లకు 2047 వరకు టాక్స్ హాలిడే ప్రకటించడం, కొబ్బరి పంటకు ప్రోత్సాహకాలు, సేవా, పర్యాటక, వైద్య రంగాలకు ఇచ్చిన కేటాయింపులు ఆయా రంగాల్లో అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. బెంగళూరు - చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్ ద్వారా చిత్తూరు జిల్లా అభివృద్ధికి అడుగులు పడుతుందన్నారు. ప్రతి జిల్లాలో బాలికల కోసం ప్రత్యేక హాస్టల్, క్యాన్సర్ మందులపై సుంకాల తగ్గింపు, టీడీఎస్ రేట్ల తగ్గింపు, సుంకాల తగ్గింపు ద్వారా ఫోన్లు, విద్యుత్ వాహనాలు మరింత తక్కువ ధరకు ప్రజలకు అందుబాటు లోకి వస్తుందన్నారు. అమరావతి అభివృద్ధికి నిధుల కేటాయింపు, ఏపీలోని పట్టణాల్లో నీటి సరఫరా, మురుగునీటిని కాలువల నిర్మాణం, రహదారులు వంతెనలు నిర్మాణానికి నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# కేంద్ర బడ్జెట్" ఏపికి భవిష్యత్తు, బలమైన పునాదిని సూచిస్తోంది : ఎంపీ దగ్గుమళ్ళ

**- అందరికీ అభివృద్ధి అనే ప్రధాని మోదీ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది**
**- ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా ఉంది**
**- వికసిత్ భారత్ థీమ్ను, యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఉంది**
**- కేంద్ర బడ్జెట్ పై ఎంపీ హర్షం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారత ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2026- 27 ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తుకు పునాదిని సూచిస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.అందరికీ అభివృద్ధి అనే ప్రధాని మోదీ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందనీ,వికసిత్ భారత్ థీమ్ను, యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఉందని ఆయన ఎన్డీఏ సర్కార్ చిత్తశుద్ధిని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈ బడ్జెట్ ఉందన్నారు.ఆదివారం న్యూఢిల్లీ పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2026--27 పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2026--27ని స్వాగతిస్తూ, ఈ బడ్జెట్ జాతీయ అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం మరియు సహకార సమాఖ్యవాదం పై మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని తిరిగి ధృవీకరిస్తోందని, ఆంధ్రప్రదేశ్‌కు కొత్త వృద్ధి అవకాశాలను కల్పిస్తోందని తెలియజేశారు. ఈ బడ్జెట్‌ను దూరదృష్టితో కూడినదిగా, వృద్ధి-కేంద్రితమైనదిగా, ప్రజాకేంద్రితమైనదిగా, వికసిత్ భారత్ సాధించాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో కూడినదిగా అభివర్ణించారు. భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చాలనే ప్రధాని స్పష్టమైన దృష్టిని, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఉపాధి కోసం నిరంతరం సహకారం అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ 2026--27, భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచిన సమయంలో ప్రవేశపెట్టబడిందన్నారు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ, మోదీ ప్రభుత్వం ఆర్థిక లోటును తగ్గించడం, రుణ-జీడీపీ నిష్పత్తిని తగ్గించడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించి, అధిక వృద్ధిని సాధించిందన్నారు. "బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం, ఆర్థిక వృద్ధి మరియు ఆర్థిక బాధ్యతలు కలిసి నడవగలవని నిరూపించింది. ఈ బడ్జెట్ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతుంది, దేశీయ డిమాండ్‌ను పెంచుతుంది, తరువాతి తరాల భవిష్యత్తును కాపాడుతుంది" అని ఆయన చెప్పారు. మౌలిక సదుపాయాలు పెట్టుబడులకు భారీ ప్రోత్సాహం ఎంపీ 12.2 లక్షల కోట్లకు పెరిగిన మూలధన వ్యయాన్ని ప్రశంసిస్తూ, ఇది ఉపాధి కల్పన, కనెక్టివిటీని మెరుగుపరచడం ప్రైవేట్ పెట్టుబడులను ప్రేరేపించే చారిత్రాత్మకమైన చర్యగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఈ మౌలిక సదుపాయాల పెంపుదల నుండి గణనీయంగా ప్రయోజనం పొందిదన్నారు. నౌకాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ రోడ్డు రైల్ కనెక్టివిటీ మెరుగుపడుతుంది. లేటిస్టిక్స్, తీర మౌలిక సదుపాయాలు లోతట్టు జలమార్గాల విస్తరణ, ఆంధ్రప్రదేశ్ వంటి తీర రాష్ట్రానికి కీలకం. నగర మౌలిక సదుపాయాల అభివృద్ధి తిరుపతి, చిత్తూరు, నెల్లూరు విశాఖపట్నం వంటి నగరాలను బలోపేతం చేస్తుంది. "ఈ నిరంతర మౌలిక సదుపాయాల పెట్టుబడి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఆర్థిక వృద్ధికి వెనుక ఉండే బలమైన శక్తిగా పనిచేస్తుంది" అని ఆయన అన్నారు.తయారీ పారిశ్రామిక వృద్ధి, ఆంధ్రప్రదేశ్‌కు అవకాశాలనీ.., ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, క్యాపిటల్ గూడ్స్, టెక్స్‌టైల్స్, కెమికల్స్ క్లీన్ ఎనర్జీ వంటి రంగాలను కవర్ చేస్తూ మేక్ ఇన్ ఇండియా చొరవ కింద తయారీ పారిశ్రామిక విస్తరణకు బడ్జెట్ ఇచ్చిన ప్రాధాన్యతను స్వాగతించారు. ఎలక్ట్రానిక్స్ మరియు కాంపోనెంట్ తయారీ చొరవలు ఆంధ్రప్రదేశ్‌ను తయారీ కేంద్రంగా ఎదగడానికి తాజా అవకాశాలను కల్పిస్తున్నాయి. కెమికల్ పార్క్స్ , పారిశ్రామిక క్లస్టర్‌లకు సహకారం రాష్ట్ర పారిశ్రామిక సామర్థ్యానికి అనుగుణంగా ఉంది.

# జాతీయ వ్యవసాయ మిషన్ ద్వారా వినియోగదారులకు సురక్షిత ఆహారం అందించడమే లక్ష్యం

**- జాతీయ వ్యవసాయ మిషన్ (ఎన్ఎం ఎన్ఎఫ్) అమలు వేగవంతం**
**- మట్టి నమూనా సేకరణ పై అవగాహన..మట్టి పరీక్ష.. పంటకు రక్ష**

**కుప్పం,మేజర్ న్యూస్:** జాతీయ వ్యవసాయ మిషన్ ద్వారా రైతుల ఆదాయం పెరగడమే కాకుండా, వినియోగదారులకు సురక్షిత ఆహారం అందించడం, పర్యావరణ పరిరక్షణ సాధించడం ముఖ్య లక్ష్యాలుగా ఉంటాయని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో జాతీయ వ్యవసాయ మిషన్ (ఎన్ఎం ఎన్ఎఫ్) అమలు వేగవంతంగా మట్టి నమూనా సేకరణ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ వ్యవసాయ మిషన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎం ఎన్ఎఫ్) ద్వారా దేశవ్యాప్తంగా రసాయన రహిత, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ మిషన్‌ను డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ & ఫార్మర్స్ వెల్ఫేర్ అమలు చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్ వై ఎస్ ఎస్/ ఏపీసీఎన్ఎఫ్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మిషన్ ప్రధాన లక్ష్యం రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతుల స్థాయిలో అమలు చేయడం.దీని ద్వారా నేల సారం పెరగడం, సాగు ఖర్చులు తగ్గడం, వాతావరణ మార్పులకు తట్టుకునే వ్యవసాయం సాధ్యమవుతాయి.ఈ నేపథ్యంలో కుప్పం నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో నేచురల్ ఫార్మింగ్‌పై అవగాహన కార్యక్రమాలు, తక్కువ ఖర్చు సాగు పద్ధతులు, సాంప్రదాయ విత్తనాల వినియోగం, బహుళ పంటలు, స్వయం ఇన్‌పుట్స్ తయారీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా కుప్పం మండలం బొగ్గుపల్లి గ్రామంలో నారాయణప్ప రైతు పొలంలో మట్టి నమూనా సేకరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి పాల్గొని ఎన్ఎంఎన్ఎఫ్ మార్గదర్శకాలు ప్రకారం మట్టి నమూనాలు ఎలా సేకరించాలి అనే అంశం పై రైతులకు , సిబ్బందికి ప్రత్యక్షంగా శిక్షణ అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఫయాజ్ బాషా, డిపిఎం ఎస్. అమృతవల్లి, ఎఇఓ సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





# వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవ వేడుకలు

**వి.కోట, మేజర్ న్యూస్:** పట్టణంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవ మూర్తులుగా రథోత్సవం కొలువుతీరిన శ్రీ వేణుగోపాల స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు భక్తులకు మహా మంగళ హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 250 కేజీలు పైనాపిల్స్ అలంకరణ ఆకర్షణగా నిలిచింది. పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి భక్తి శ్రద్దలతో తమ కోరికలు నెరవేరాలని కోరుకున్నారు. ఎంతో ఉత్సాహంగా భక్తులు రథాన్ని లాగి వారి భక్తి భావాన్ని చాటుకున్నారు. పట్టణ పురవీధులలో గోవింద నామస్మరణ మారుమోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవ వేడుకలు పట్టాకుల కుటుంబ సభ్యులచే నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.



# పట్టుకో.. పట్టుకో... గోపురంపై చెయ్యి వెయ్యి పరుగులు తీసిన కోడె గిత్తలు

**-- నిలువరించడానికి విశ్వ ప్రయత్నాలు**
**- జనసంద్రంగా మారిన గెరిగిదొన**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వచ్చేస్తుంది వచ్చేస్తుంది, పట్టుకో పట్టుకో వదలద్దు, గోపురంపై చేయి వేయి బహుమతి మనదే అంటూ యువకులు గేరిగిదొన గ్రామంలో రెచ్చిపోయారు. ఆదివారం వెదురుకుప్పం మండలం గిరిగి దొన గ్రామంలో జల్లికట్టు అత్యంత వైభవంగా జరిగింది. జల్లికట్టుకు పెద్ద ఎత్తున కోడెగిత్తలు ఆ గ్రామానికి చేరుకున్నాయి. కోడెగిత్తల కొమ్ములకు వివిధ ఆకృతులతో కూడిన చెక్కపట్టిలను, టవళ్లను, బహుమతులను ప్రకటించారు. గ్రామ మధ్యలో అల్లిను ఏర్పాటు చేశారు. అల్లెకు ఇరువైపులా జనం నిలబడ్డారు. అల్లే నుండి పెద్దపెద్ద శబ్దాలు చేపిస్తూ జనం పైకి కోడెగిత్తలను వదిలారు. జనాలను చూసిన కోడెగిత్తలు కాలు గీరి రంకెలు వేస్తూ జనం పైకి పరుగులు తీసాయి. కోడెగిత్తలను నిలువరించడానికి యువకులువిశ్వ ప్రయత్నాలు చేశారు. నిలువురించే ప్రయత్నంలో కొంతమంది యువకులు కోడెగిత్తల కింద పడ్డారు. కొన్ని కోడెగిత్తలు యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. బహుమతులను దక్కించుకున్న యువత కేరింతలు కొడుతూ ఇంటి ముఖం పట్టారు.





# చల్లా బాబు ఆధ్వర్యంలో అంబంటి దిష్టిబొమ్మ దగ్ధం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆదివారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అంబంటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది మెప్పు పొందిన ఏకైక నాయకులుముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆయనపై పై వైకాపా నాయకుడు అంబంటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు అందులో భాగంగానే అంబేద్కర్ సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ మహిళా నేతలతో అంబటి రాంబాబు దిష్టిబొమ్మకు చెప్పులతో, చీపురులతో దేహశుద్ధి చేసి, నిప్పు పెట్టి అంబటికి వ్యతిరేకంగా నినాదాలు చేసామన్నారు . విచక్షణ మరిచి మాట్లాడిన రాంబాబు నోటి దురదను తగ్గించుకోకపోతే జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఎక్కడ తిరగనివ్వం, తగిన బుద్ధి చెప్తాం తక్షణం నారా చంద్రబాబు నాయుడుకి క్షమాపణలు చెప్పాలని హెచ్చరించారు, వైకాపా నాయకులు రెచ్చగొట్టే పనులను ఇకపై ఏమాత్రం ఉపేక్షించమని భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకూడదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనిట్, డివిజన్ ఇంచార్జ్ లు , ప్రధాన, అనుబంధ కమిటీల సభ్యులు మహిళలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 డబల్ వన్ డబల్ జీరో కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## తిరుపతి జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించండి

**– తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు**





**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల (లా ఆర్డర్) పరిరక్షణ విషయంలో ఎటువంటి అలసత్వానికి తావులేకుండా కఠినంగా వ్యవహరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న ప్రతి అంశాన్ని గమనిస్తూ, చిన్న విషయం అయినా సరే వెంటనే గుర్తించి సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేసి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, ఎక్కడైనా సున్నితమైన పరిస్థితులు లేదా సమస్యలు ఉద్భవించిన పక్షంలో, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందజేసి, శాంతిభద్రతలకు భంగం కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.పరిరక్షణ విషయంలో ఎటువంటి అలసత్వానికి తావులేకుండా కఠినంగా వ్యవహరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్స్

**– తొలిరోజు పరీక్షకు 154మంది గైర్హాజరు**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్స్ తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం ఉదయం సెషన్లో 90 పరీక్షా కేంద్రాలల్లో జరిగిన పరీక్షకు 4362 మంది హాజరు కావాల్సి ఉండగా 4285మంది హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం 90 సెంటర్లలో జరిగిన రెండవ సెషన్ ప్రాక్టికల్ పరీక్షకు 3242మందికి గాను 3185 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తొలి రోజు ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగియాని, రెండు సెషన్లో కలిపి 154మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తిరుపతి నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబుకు అంబటి రాంబాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**తెలుగు మహిళలు ఆగ్రహిస్తే నీకు పుట్టగతులు ఉండవు...**

**– ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలకు ఆగ్రహించిన తెలుగు మహిళలు...**

**– అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం.....**



**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైకాపా నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు తక్షణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ మహిళ ఆగ్రహానికి గురైతే నీకు పుట్టకథలు కూడా ఉండవని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ నేతృత్వంలో చిత్తూరులో తెదేపా శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా గాంధీ విగ్రహం ఎదుట అంబటి రాంబాబు దిష్టిబొమ్మ ఉంచి మహిళ నాయకులు కార్యకర్తలు చీపురుకట్టతో కొడుతూ తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అలాగే అంబటికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విచక్షణ మరిచి మాట్లాడిన అంబటి రాంబాబు తక్షణం క్షమాపణలు చెప్పాలని, వైకాపా నాయకుల రెచ్చగొట్టే పనులను ఇకపై ఏమాత్రం ఉపేక్షించమని హెచ్చరించారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి గురజాల చెన్నకేశవుల నాయుడు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ,చుడా చైర్మన్ కఠారి హేమలత,నగర తెదేపా అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చుపలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి అభివృద్ధిలో వంద ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లి రావణకాష్టంగా మార్చిన వైసిపి నేడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ అభివృద్ధిని చేసి చూపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనాలోచిత వ్యాఖ్యలు చేస్తుండడం సిగ్గుచేటని అన్నారు. వైసీపీకి చెందిన ఓ చెత్త నాయకుడు అంబటి రాంబాబు జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ముఖ్యమంత్రిని నోటికొచ్చినట్లు అడ్డు అదుపు లేకుండా మాట్లాడిన అంబటి రాంబాబు తక్షణం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో చేరుకుదేశం పార్టీ శ్రేణుల ఆగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని సైకో రాంబాబును రాష్ట్రం నుండి తరిమికొట్టే పరిస్థితి తధ్యమని అన్నారు. అసలు చంద్రబాబు నాయుడు పేరు ఎత్తే అర్హత అవినీతి రాంబాబుకు అరాచక రాంబాబుకు సైకో రాంబాబుకు ఎక్కడుందని అన్నారు. బుద్ధి తెచ్చుకొని తప్పు ఎరిగి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ యువత రాష్ట్ర నాయకులు కాజూరు రాజేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి, వరలక్ష్మీ, మహిళా అధ్యక్షురాలు నళిని, మహిళా పార్టీ ఉపాధ్యక్షురాలు మాధవి, నగర పార్టీ ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి, క్లస్టర్ ఇంచార్జ్ భరతరాజులు ,శివకుమార్ మాజీ కార్పొరేటర్లు ప్రమీల ఆనంద్, కోలా కిరణ్ కుమార్, ఈశ్వర్, అమరనాథ్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, గిరి, బూత్, యూనిట్, డివిజన్ ఇన్చార్జులు, ప్రధాన, అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శక్తి స్వరూపిణి ఆలయం నిర్మాణానికి సహకారం మాజీ ఎమ్మెల్యే ఎస్సీ విఎన్ హామీ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం టైలర్స్ కాలనీ సమీపంలో శ్రీ శ్రీ శ్రీ కాళికా పరాశక్తి అమ్మవారికి మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ప్రముఖ సంఖ్యా శాస్త్ర జ్యోతిష్యులు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాలకు మాజీ శాసన సభ్యులు ఎస్సీ వి నాయుడు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. దర్శనం అనంతరం అర్చకులు ఎస్సి వి నాయుడు ను సత్కరించి ఆశీర్వాదం చేశారు. అమ్మవారికి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని ఎస్సి వి నాయుడు హామీ ఇచ్చారు. శక్తి స్వరూపిణి శ్రీకాళికా పరాశక్తి అమ్మవారిని దర్శించుకుని సాంప్రదాయ పద్ధతిలో మొక్కులు చెల్లిస్తే ప్రధానంగా కీళ్ల నొప్పులు వంటి అనారోగ్య సమస్యలు వెంటనే నయమవుతు న్నాయని స్థానిక భక్తులు చెబుతున్నారు. అమ్మవారిపై భక్తితో అనారోగ్య సమస్యలు ఉన్న వారు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తున్నారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతా లు నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి విశేష పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఘనంగా పౌర్ణమి పూజలు

**వెదురుకుప్పం మేజర్‌న్యూస్:** మండలంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండమల్లీ శ్వర స్వామి సన్నిధిలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా భక్తులు విశేష పూజల్లో పాల్గొన్నారు. స్వామివారిని పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్ధగిరి ప్రదర్శన కార్యక్రమాన్ని భక్తులు చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో అరుణగిరి క్షేత్రం ఓం నమశ్శివాయ తో మారు మోగింది. కార్యనిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## అత్యంత వైభవోపేతంగా జరిగిన మాఘ పూర్ణిమ (తై పూసం) పూజలు

**నగరి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా,,నింద్ర మండలం, నగరి నియోజకవర్గ పరిధిలోని కూన మారాజు పాళెం గ్రామంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు మాఘ పూర్ణిమను పురస్కరించుకుని ఆలయం నందు విశేష కార్యక్రమాలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభం అయి, అమ్మవారికి అభిషేకాలు, అనంతరం వేదపండితులు రూపేష్ క్రిష్ణ ఆచార్య ఆధ్వర్యంలో 108 గులాబీ పుష్పాలతో శ్రీ సూక్త మహాలక్ష్మి యాగం, పూర్ణాహుతి హోమం నిర్వహించి, అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విశేష హారతులు సమర్పించారు.తరువాత విశేషంగా పాల్గొన్న భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథ, అన్నమాచార్య సంకీర్తనలు గానం చేశారు.అనంతరం శ్రీ లక్ష్మీ నారాయణ ఊంజల సేవ, శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ వ్రతము మహిళలచే సామూహిక కుంకుమార్చన అనంతరం నీరాజన తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలు శ్రీ గీతా మందిర ఆశ్రమం పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానందస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారని ఆలయ ప్రధాన అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మునిరత్నం ఆచారి, కార్య నిర్వాహకులు మురళి మోహన్, గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు,పలువురు పాల్గొన్నారు.



## ఏపీ ఎన్జీ, జిఓ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలను విజయవంతం చేయండి

**– ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు కే రాఘవులు పిలుపు**




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఈ నెల 8 వ తేదీన విజయవాడలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ ఏపీ ఎన్జీ, జీవో రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలకు జిల్లాలోని అన్ని తాలూకాల కార్యవర్గ ప్రతినిధులు తప్పక హాజరై విజయవంతం చేయాలని ఏపీ ఎన్జీ, జిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే రాఘవులు కోరారు. ఆదివారం స్థానిక ఏపీ ఎన్జీ, జిఓ జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో ఆ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ సమావేశాన్ని అధ్యక్షులు రాఘవులు అధ్యక్షతన నిర్వహించారు. రాఘవులు మాట్లాడుతూ 75 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఏపీ ఎన్జీ జిఓ కార్యవర్గ ఎన్నికలకు జిల్లా నుంచి జిల్లా కార్యవర్గ ప్రతినిధులతో పాటు, 6 తాలూకాలకు సంబంధించి 50 మందికి పైగా హాజరయ్యేలా ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ ఎన్నికల్లో జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి దక్కేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. తమ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా పటిష్టంగా ఉందని, ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. అనంతరం ఆయా తాలూకాల పరిధిలోని నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా కార్యవర్గ ప్రతినిధులు మురళి, బాలసుబ్రహ్మణ్యం, పురుషోత్తమరెడ్డి, ప్రదీప్ కుమార్, పూమాల, దాము, ప్రశాంత్, జిల్లా పరిధిలోని ఆరు తాలూకాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కథలు జీవితాలను మలుపు తిప్పుతాయి




**పలమనేరు, మేజర్ న్యూస్:** కథలకు జీవితాలను మలుపు తిప్పగల శక్తి ఉంటుందని ప్రముఖ రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి అన్నారు. ఆదివారం కళామందిరంలో లిఅమ్మకోసం కొన్ని మంచి కథలులి పుస్తకంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైనేని మునెమ్మ జ్ఞాపకార్థం జాతీయస్థాయి కథల పోటీ నిర్వహించి మంచి కథలను ఎంపిక చేసి, బహుమతులను అందించడమే కాకుండా వాటిని పుస్తక రూపంలోకి తెచ్చిన తులసీనాథం నాయుడు, పుష్ప అభినందనీయుల న్నారు. ఈ సందర్భంగా పుస్తక సమీక్ష చేసిన జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, మాధవరెడ్డి, జెటిడి ధనంజయ రామకృష్ణప్పలను తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరయ్య అనన్య, మురళి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అంబటిపై డిఎస్పికి కాపు నేతల ఫిర్యాదు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ పదవిలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వ్యక్తిగత దూషణ చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కేసు నమోదు చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్ రాయల్, కాపు నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం తిరుపతి ఈస్ట్ డిఎస్పి భక్తవత్సలం ను కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వాసుదేవ్, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, పలువురు కాపు సంఘం నేతలు కలసి సభ్య సమాజం తలదించుకునేలా సీఎం చంద్రబాబునాయుడుపై అసభ్య పదజాలం ప్రయోగించిన అంబటి రాంబాబు ను కఠినంగా శిక్షించాలన్నారు. అంబటి చేసిన అసభ్యకర వ్యాఖ్యల వెనుక జగన్ రెడ్డి హస్తం ఉందని వారి ఆరోపించారు. రాజకీయాల్లో పరస్పర ఆరో పణలు సాధ్యమైనని కానీ విష సంస్కృతికి బిజెపి వేసిన ముఠా నేత జగన్ రెడ్డి అని పేర్కొ న్నారు. కాపుల పరువు తీస్తున్న వ్యక్తి అంబటి రాంబాబు అని, వంగవీటి రంగా కాపు ఉద్యమ కారుడు అయితే మాజీ మంత్రి అంబటి రాంబాబు రషిక వీరుడు అని వారు ఎద్దేవా చేశారు.

## తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుగా పాకం



**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా పాకం వెంకటసుబ్బయ్య, ను అధిష్టానం ఏక్రగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను తెలుగుదేశం పార్టీ కోసం ఒక కార్యకర్తగా సేవలను అందించినందున పార్టీ అధిష్టానం నన్ను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండే పాటి గంగా ప్రసాద్ కి, తెలుగుదేశం ఇన్ చార్జి మాజీ పార్లమెంట్ , శాశన సభ్యులు నెలవల సుబ్రమణ్యంకి, నన్ను ఈ పదవికి ప్ర బోజ్ చేసిన మా బావ కొక్కు శంకరయ్య, లకు కృతజ్ఞతలు తెలిపారు. నా పై నమ్మకంతో పదవి కల్పించిన పెద్దలు ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీని బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు చేరవేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఉన్న పార్టీ నాయకులను , కార్యకర్తలను కలుపు కొని పార్టీని బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్నదానానికి విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నదానం కార్యక్రమానికి హైదరాబాదు షేర్ లింగం పల్లి వాస్తవ్యులు కల్వకుంట్ల నర్సింగారావు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష ఆలయ అధికారులకు విరాళంగా అంద జేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆలయ అధికారులు వారికి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడం జరిగింది.

## పేట పట్టణ అధ్యక్షుడుగా సరైనోడు ఆకుతోట రమేష్

**– అందరి నోటా ఇదే మాట ...**



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ అధిష్టానం గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించండం తెలుగు పార్టీకే సాధ్యపడుతుందని అందులో భాగంగానే సూళ్లూరుపేట పట్టణ తెలుగు దేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఆకుతోట రమేష్ పార్టీని బలోపేతం చేశారని ఆయన సేవలను గుర్తించిన పార్టీ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షుడుగా సరైనోడు ఆకు తోట రమేష్, అని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రమణ్యం కొనియాడారు. మేమంతా ఆకుతోటకు మద్దతుగా ఉంటూ పార్టీకి సైనికుల్లా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ అవకాశం మా నాయకుడికి కల్పించిన ఎమ్మెల్యే విజయశ్రీకి, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్, కి నెలవల సుబ్రమణ్యంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## జోగి రమేశ్ నివాసంపై దాడి: వైసీపీ తీవ్ర ఆగ్రహం

**తిరుపతి,రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. తన నివాసంపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మలగుంటలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు కేవలం చోద్యం చూస్తూ నిలబడ్డారని ఆయన మండిపడ్డారు. నిన్నటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసకాండ కొనసాగుతోందని, ఇలాంటి దాడులు, దహనకాండలు గతంలో ఎన్నడూ చూడలేదని జోగి రమేశ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ నేతృత్వంలోనే ముందుగా వైసీపీ నేత అంబటి రాంబాబు ఇంటిపై దాడి జరిగిందని, ఆ ఘటన మరచిపోకముందే ఇప్పుడు తన ఇంటిపై దాడి జరగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి చర్యలకు తాము భయపడబోమని జోగి రమేశ్ స్పష్టం చేశారు.



## నేడు "డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి"కార్యక్రమం



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేను సోమవారం ఉదయం 10:00 గం.ఎల నుంచి మధ్యాహ్నం 12:30 గం.ఎల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి,చిత్తూరు,నెల్లూరు,కడప, అన్నమ య్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.

**సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం..**

డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమ వారం ఉదయం 8:30 నుంచి 9:30 గంటల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్య లను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు నని తెలిపారు. తిరుపతి: 8712652679 చిత్తూరు: 7993147979 నెల్లూరు: 08612320427 అన్నమ య్య: 9440817449 కడప: 08562242457 కర్నూలు: 738 2614308 నంద్యాల: 7382618976 అనంతపురం: 9154790 350 శ్రీసత్యసాయి: 9963707847 ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దళితుని పొలంలో ఉలవ పంట చోరీ

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** దళితుని పొలంలో ఉలవ పంటను అగ్రవర్ణాల వారు దౌర్జన్యంగా పిరికి వేశారని బాధితుడు రొంపిచెర్ల పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. బాధితుని కథనం మేరకు రొంపిచెర్ల మండలం చిచ్చిలివారి పల్లి గ్రామపంచాయతీ గాజులపల్లికు చెందిన దళితుడు శ్రీనివాసులు తన భూమిలో ఉన్న ఉలవ పంటను సాగు చేశారు. అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ



కులానికి చెందిన మునిరామయ్య, మంగమ్మ దౌర్జన్యంగా ఉలవ పంటను కోసారని తెలిపారు. తన భూమిని వారు పట్టాదారు పుస్తకంలో నమోదు చేసుకున్నారని తెలిపారు. దీనిపై కోర్టులో కేసు కూడా వేశామని తెలిపారు. ఈ భూమి తనదేనని హైకోర్టు కూడా తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. అయితే అగ్రవర్ణాల వారు నా కుటుంబాన్ని చంపేసి భూమిని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తన కుటుంబానికి రక్షణ కల్పించి పంట కోసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు శ్రీనివాసులు కోరారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి అగ్రవర్ణాల వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైకోర్టు శ్రీనివాసులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పుడు మీరు ఎలా భూమిలో కి పోతారని అగ్రవర్ణాల వారిని పోలీసులు ప్రశ్నించారు. దీనిపై రొంపిచెర్ల పోలీసులు కేసు నమోదు.

## ఆంబోతు రాంబాబు లాగా మాట్లాడావ్..
## ఎమ్మెల్యే భాను ధ్వజం




**నగరి, మేజర్ న్యూస్:** అంబటి రాంబాబు వెంటనే చంద్రబాబుకి క్షమాపణ చెప్పాలి అంబటి రాంబాబు నోరు జాగ్రత్త నీ అహంకారపు మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి నీ మాటలకి నీ కుటుంబ సభ్యులు సిగ్గుతో తల దించుకునే పరిస్థితి మాకూ నోళ్లున్నాయి -మేము మాట్లాడగలం -సంస్కారం అడ్డు వస్తోంది. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆగ్రహం వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుత రాజకీయ నాయకుడిగా వ్యవహరించాల్సిన వ్యక్తి స్థాయి లేని వ్యక్తిగత దూషణలకు దిగడం, వైకాపా రాజకీయ సంస్కృతి ఎంత దిగజారిందో స్పష్టంగా చూపుతోందని ఆయన మండిపడ్డారు. నీలాంటి వాళ్ళు సమాజంలో ఉండి రాజకీయ నాయకుడిగా ఉండడం సమాజానికి మంచిది కాదు ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమేనని, కానీ వ్యక్తిగత అవమానాలు, నీచ పదజాలం రాజకీయంగా అంగీకరించదగినవి కావని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైకాపా ఎదుర్కొన్న ఘోర పరాజయానికి ప్రజలను నిందించడం పూర్తిగా హాస్యాస్పదమని, ఆ పార్టీ పతనానికి పూర్తి బాధ్యత వైకాపా నాయకులదేనని ఆయన స్పష్టం చేశారు. వైకాపా ఓటమి ప్రతిపక్షాల కుట్ర వల్ల కాదని, అది పూర్తిగా వారి అహంకారం, అదుపు లేని మాటలు, ప్రజా వ్యతిరేక విధానాల ఫలితమని వ్యాఖ్యానించారు. ప్రజలను, వ్యవస్థలను, రా జ్యాంగబద్ధ సంస్థలను, వ్యక్తులను దూషిస్తూ మాట్లాడటమే రాజకీయ బలం అన్న భ్రమ వైకాపా నేతల్లో బలంగా చోటు చేసుకుందని, అదే వారి రాజకీయ పతనానికి మూలకారణమైందన్నారు.

### అంబంటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి అంబంటి రాం బాబు అసభ్య పదజాలాలతో దూషించడం సరికాదని రాం బాబు దిష్టిబొమ్మను వెదురుకు ప్పం మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి ఆధ్వర్యంలో వెదురుకుప్పం కూడలిలో దగ్ధం చేశారు. ఈ క్రమంలో మోహన్ మురళి మాట్లాడుతూవైసీపీ నేతలు గత వైసీపీ ప్రభుత్వ అసెంబ్లీలో మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తించారని, అందుకే రాష్ట్ర ప్రజలు వైసిపికి 11 స్థానాలకి పరిమితం చేశారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వైసీపీని రాష్ట్ర ప్రజలు చిత్తుగా ఓడించే తరణం ఏర్పడుతుందని ఆయన అన్నారు. అనంతరం వెదురుకుప్పం పోలీస్ స్టేషన్లో అంబంటిపై ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం

**– చంద్రబాబును విమర్శించే అర్హత అంబటి లేదు: టిడిపి నాయకులు**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను చంద్రగిరి ఎమ్మెల్యే నాని పిలుపుమేరకు టవర్ క్లాక్ వద్ద ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయ కులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును విమర్శించే అర్హత అంబటి రాంబా బుకు లేదని పేర్కొన్నారు. సమాజం తలదించుకునే విధంగా అంబటి రాంబాబు మాట్లాడడం దారుణమని చెప్పారు. వెంటనే సమాజానికి అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాలుగుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా 50 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును అంబటి రాంబాబు మతిభ్రమించి విమర్శించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడిపించేందుకు సంయుక్తంగా పనిచేస్తున్నారని పేర్కొ న్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మకు చెప్పులు దండ వేసి చెప్పుతో కొడుతూ పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు, చంద్రగిరి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గౌస్ బాషా, రామ చంద్రపురం మాజీ ఎంపీపీ కేసులు నాయుడు, తిరుపతి రూరల్ మం డల పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లా బాబుని కలిసిన జనసేన నాయకులు



**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆరడి గుంట పంచాయతీ కురపల్లి నందు ఆదివారం జరిగిన మసమ్మ జాతర లో పాల్గొన్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ని జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు యం విరుపాక్షి. జిల్లా ప్రోగ్రామ్ సెక్రటరీ చైతన్య రాయల్. మండల ఉపాధ్యక్షులు చంద్రబాబు. సుబ్బు. ప్రధాన కార్యదర్శి హరి నాయక్. కార్యదర్శిలు బాలాజీ నాయక్. వెంకటేష్ .జనసేన నాయకులు పవన్ కుమార్. శ్రీరాములు. వెంకటస్వామి. దామోదర్. పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వెంటనే క్షమాపణ చెప్పాలి

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు బేషరతుగా సీఎం చంద్రబాబుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని,రాష్ట్ర ప్రజలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిరంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తుంటే మాజీ మంత్రి యాంకర్ః మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో పట్టణంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిరంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తుంటే రాంబాబు అనుచిత వ్యాఖ్యలను నియోజకవర్గ ప్రజలందరి తరపున ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి,కట్టా వెంకట రమణారెడ్డి,నెలవల రాజేష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం,పెళ్లకూరు గోపాలకృష్ణ,పసల గంగా ప్రసాద్, పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, విజయకుమార్ నాయుడు,కరీంబాయి చెంచయ్య, అవధానం సుధీర్,గూడూరు సుధీర్ రెడ్డి,మైలారి రాజశేఖర్,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,జివిఆర్ నాయుడు,పొట్లపూడి రాజేష్,జువ్వలపాటి మస్తాన్,వినుకొండ ధనుంజయ,గోను బాబు,నిత్య కృష్ణారెడ్డి,కాపులూరు చక్రపాణి, బల్లి ముత్యాలయ్య,పలుకూరు ముత్యాలయ్య,చేవూరు చెంగయ్య,జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు,తెలుగు మహిళా నాయకులు చెందేటి సుజాత,సంపూర్ణమ్మ తుపాకుల కన్నమ్మ,చిట్టేటి రేవతి,హైమావతి,పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘంటసాలకు నివాళి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో మధుర గాయకులు ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ప్రతి నెల ఒకటిన ఘంటసాలపై మిక్కిలి మక్కువతో ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆదివారం భవాని నగర్ కూడలిలోని ఘంటసాల వెంకటేశ్వర రావు విగ్రహాన్ని తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో మంచి నీటితో శుభ్రపరచి, పుష్పాలతో అలంకరించి వారి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఘంటసాల అభిమాని భాస్కర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, తులసి రామ్ నాయుడు, మల్లారపు రవిప్రసాద్, పద్మనాభం, సురేష్ స్వామి, తిరుమలయ్య, డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ రహదారి మాసోత్సవాల్లో భాగంగా ఇటీవల జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబ రచి బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి ప్రతిభ చూపిన విద్యార్థినులు దిల్సా, శరణ్యరెడ్డి, కీర్తి శ్రీలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినిలకు శనివారం కలెక్టర్ కార్యాలయంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కృష్ణవేణి, జిల్లా రవాణా అధికారి మోహన్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు అందజేశారు.



# మాజీ మంత్రి అంబంటిని రాష్ట్ర భాహిష్కరణ చేయాలి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణలోని టిడిపి సీనియర్ నాయకులు మధు సుధన్ రాయల్ తన నివాస గృహంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అసభ్య పదజాలంతో మాట్లాడిన అంబాటి రాంబాబును వైసిపి మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ నుండి, రాష్ట్రం నుండి బహిష్కరణ చేయాలని, ప్రజలు ఆయన మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నారు అన్నారు. రాబోయే రోజుల్లో మీ పార్టీ నాయకుల ప్రవర్తన మార్చుకోలేదంటే ఇక వచ్చే ఎన్నికల్లో ఒకే సంఖ్యలో పార్టీ గెలుపు ఆశించాల్సి వస్తుందని, వెంటనే అంబాటి రాంబాబు ముఖ్యమంత్రికి కూటమి నాయుకులకు క్షమాపణ చెప్పి తీరాల్సిందే అన్నారు. ఈ సమావేశంలో వెంకటేష్, వినోద్, సయ్యద్, మజ్ను, అప్రోజో, గంగరాజు, సిద్దన్న, ముబారక్, సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అరకు కాఫీ ఔట్లెట్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :**ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన అరకు వ్యాలీ కాఫీ ఔట్లెట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆసుపత్రి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో ప్రసూతి ఆసుపత్రికి గర్భవతులు వారి సహాయకులకు ప్రకృతి సిద్ధమైన అరకు కాఫీనీ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన అరకు కాఫీ బ్రాండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామం అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కాఫీ షాపును నిర్వహించుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను కాఫీ షాప్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# కుక్కల దాడిలో - 20 గొర్రెలు మృతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** గొర్రెల మంద పై కుక్కలు దాడి చేసిన ఘటనలో 20 గొర్రెలు మృతి చెందాయి.ఈ ఘటన కుప్పం మండల పరిధిలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..కుప్పం మండలం, దాసేగౌనూరు పంచాయతీ, గుట్టపల్లి గ్రామంలో కాపురం ఉండు కనకమ్మ అను (కన్నమ్మ) కు చెందిన సుమారు 30 గొర్రెలు పై అర్ధరాత్రి సమయంలో సుమారు పది కుక్కలు ఒక్కసారిగా మందపై దాడి చేశాయి. ఈ దాడిలో 15 గొర్రెలు, అక్కడికక్కడే మృతి చెందాయి.5 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి.సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని బాధ్యులు బోరున విలపించారు.ప్రభుత్వం స్పందించి తనకు సహాయం చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు.మేకల మందలోకి పదుల సంఖ్యలో కుక్కలు చొరబడి దాడి చేశాయని బాధ్యులు కన్నమ్మ కొడుకు మురళీ,కోడలు పవిత్ర లు కన్నీటిపర్యంతమయ్యారు. కుక్కలు దాడులు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మనుషుల పై దాడి చేస్తే ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# బీఈడీ పరీక్షల ఫీజు పెంచడం దారుణం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి అధికారులు ఇటీవల విడదుల చేసిన నోటిఫికేషన్లో ఫీజు భారీగా పెంచడం దారుణమని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్వీయూ పరిపాలనా భవనం ఎదుట ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు ప్రతి సంవత్సరం 10 శాతం చొప్పున ఫీజులు పెంచుతూ పేద విద్యార్థులపై భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్సిటీలో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ స్కాలర్షిప్లపై ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి సామాన్య విద్యార్థులపై ఫీజుల భారం మోపడం దారుణమన్నారు. ఉన్నత విద్యను పేదలకు అందని ద్రాక్షగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మొదటి స్థానంలో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీలో బీఈడీ పరీక్ష ఫీజు కేవలం రూ.1050 మాత్రమే ఉండగా, పద్మావతి మహిళా వర్సిటీలో రూ.950, రాయలసీమ యూనివర్సిటీలో రూ.1200, ఎస్కే యూనివర్సిటీలో రూ.1300 మాత్రమేనని తెలిపారు. జీతాలు చెల్లించడానికి విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించకపోతే తరగతులను బహిష్కరించి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్, యూనివర్సిటీ కార్యదర్శి నరసన్న, ఉపాధ్యక్షులు మహేష్ బాబు, నాయకులు అంజిబాబు, జగదీష్, మారెప్ప, శశికుమార్, అజయ్, ప్రకాష్, బాలకృష్ణ, నాని, నాగేష్ పాల్గొన్నారు.



# సైనిక్కులకు అండగా “వీర పరివార్ సహాయత పథకం

**– జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి రాఘవులు**



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో మాజీ సైనికుల సంరక్షణ కోసం “వీర పరివార్ సహాయతా పథకం” ఏలా ఉపయోగపడుతుందో తెలియజేయడానికి సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా లీగల్ సెల్ అథారిటీ సమావేశం నందు అవగాహనా కార్యక్రమం నిర్వహించబ డుతూ ఉందని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కెవి రాఘవులు ఓ ప్రకటనలో తెలియజేశారు. మాజీ సైనికులకు ఆస్తి, చట్టపరమైన సమస్యలతో ఇబ్బంది పడకుండా రక్షణ కల్పించేందుకు ఈపథకం దోహదపడుతుందని ఇందుకు సంబంధించి జిల్లా లీగల్ సెల్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి భారతి తో పాటు సీనియర్ న్యాయవాదులు పాల్గొని వారి యొక్క సలహాలను తెలియజేయడం జరుగుతుందని, జిల్లా లోని మాజీ సైనికులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి కె వి రాఘవులు ఓ ప్రకటనలో తెలిపారు.

# సీఎంపై అంబటి వ్యాఖ్యలు అమానుషం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైకాపా నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ చిత్తూరులో తెదేపా శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం ఉదయం గాంధీ సర్కిల్ వద్ద తెదేపా మహిళా నేతలు అంబటి రాంబాబు దిష్టిబొమ్మకు చీపురులతో దేహశుద్ధి చేసి, నిప్పు పెట్టి నిరసన తెలిపారు. అంబటికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విచక్షణ మరిచి మాట్లాడిన అంబటి రాంబాబు తక్షణం క్షమాపణలు చెప్పాలని, వైకాపా నాయకుల రెచ్చగొట్టే పనులను ఇకపై ఏమాత్రం ఉపేక్షించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి గురజాల చెన్నకేశవుల నాయుడు, చుడా చైర్మన్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, నగర తెదేపా అధ్యక్షుడు నరేష్, నాయకులు కాజూరు రాజేష్, ఎల్బీఐ లోకేష్, పచ్చయప్ప, వరలక్ష్మీ, నళిని, లీలావతి, భువనేశ్వరి, సుబ్రి, ఈశ్వర్, అమరనాథ్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, అశోక్, గిరి, ఆనంద్, శివ, బూత్, యూనిట్, డివిజన్ ఇన్చార్జులు, ప్రధాన, అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు, జోగి రమేష్ నోరు జాగ్రత్తగా పెట్టుకోండి

**– తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యేలు అంబటి రాంబాబు, జోగి రమేష్ నోటికి వచ్చినట్టు చంద్రబాబునాయుడు. లోకేష్ బాబులను మీ ఇష్టం వచ్చినట్లు నోటికి వచ్చినట్టు తిట్టడం సబబు కాదు అని తెలుగుదేశం పార్టీ నేత ఎం సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఏందిరా బంగ్ ఆయన మాట్లాడుతూ అంబటి రాంబాబు నీలాగా అర గంటకు ఒక అమ్మాయిని గంటకు ఒక అమ్మాయిని మార్చే తత్వం నీలాగా దొంగలాగా బతికే మనస్తత్వం నీలాంటి అబద్ధాలు చెప్పే దగా కోర లాంటి బ్రతుకు మా చంద్రబాబుది కాదు అలాంటి దేవుని పట్టుకుని నువ్వు నిన్న బండ బూతులు తిడతావా నిన్ను ఏమని తిట్టాలి రా అంబటి రాంబాబు మేము గాని తిట్లు మొదలుపెడితే అంబటి రాంబాబు నువ్వు చెవిలో సీసం పోసుకొని నడిరోడ్డులో ఉరేసుకొని చావాలి అలాంటి సంస్కృతి మా మా చంద్రబాబు నాయుడుని మా లోకేష్ గానిమాకు నేర్పిలేదు. జోగి రమేష్ గ మీరు కూడా రెండు రోజుల నుంచి బుద్ధి లేదు మీరు గడ్డి తింటున్నారా మా చంద్రబాబు నాయుడు, మా లోకేష్ బాబుని ఇష్టమొచ్చినట్టు బడవ రాస్కెల్ అని తిడుతున్నావ్ నువ్వు పెద్ద లుచ్చా నువ్వు పెద్ద బడా గోర్ నువ్వు మద్యం కల్తీ కేసులో జైలుకి పోయి వచ్చినోడివి నీ మీద దొంగను ముద్ర పడింది అలాంటి ముద్రలు మా చంద్రబాబునాయుడు మీద గాని మా లోకేష్ బాబు మీద పడలేదే గతవారం రోజుల నుంచి జోగి రమేష్ అంబటి రాంబాబు మీ నోటికి వచ్చినట్టు మీరు మాట్లాడుతున్నారు. మేము గాని కన్నెర్ర చేస్తే మాకు గాని స్వేచ్ఛ ఇస్తే మిమ్మల్ని ఇద్దరిని రోడ్డు మీద గుడ్డలిప్పి బట్టలూడదీసి తరిమి తరిమి కొడదాం అలాంటి సంస్కృతి మా చంద్రబాబు నాయుడు మాకు ఇవ్వలేదు మా లోకేష్ బాబు గారు మాకు చెప్పలేదు. తస్మాత్ జాగ్రత్త అంబటి రాంబాబు జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకోండి అని తెలిపారు.

# కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాను. నిన్నటి వరకు షణ్ముఖ రెడ్డి



సామాన్య కార్యకర్త... నేడు పార్లమెంట్ అధ్యక్షుడు. తెలుగుదేశం పార్టీ జెండా భుజాన మోసి గెలిచే వరకు పని చేయడం టీడీపీ కార్యకర్తలకు అలవాటు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా... సంక్షోభాలు వచ్చినా టీడీపీ కాబట్టే నిలదొక్కుకోగలిగింది. చరిత్రలో ఎప్పుడూ రానంత మెజార్టీ కూటమికి, టీడీపీకి వచ్చింది. వైసీపీ ప్రతిపక్ష హోదాకు దరిదాపుల్లోకి కూడా రాలేకపోయింది. ప్రజలతో ఉంటే ఇలాంటి గెలుపు సాధ్యమవుతుంది. 2028 నాటికి నా రాజకీయ జీవితం 50 ఏళ్లకు చేరుతుంది. అభివృద్ధికి పునాదులు వేసింది.. వేసేది టీడీపీనే... విజన్-2020తో ఇది నిరూపితమైంది. ఒకే సీజన్లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తెచ్చాం. హంద్రీ-నీవా ద్వారా నీళ్లు రాకుంటే కుప్పం నియోజకవర్గంలో ఇబ్బందులు వచ్చేవి భారత దేశానికి అమరావతి లాంటి కొత్త నగరాలు అవసరమని ఆర్థిక సర్వేలో చెప్పారు. సీమలో ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. నిర్మొహమాటంగా మాట్లాడతా... వాస్తవాలు చెబుతా... తప్పులు సరి చేసుకోమని సూచిస్తా... అప్పటికీ మారకుంటే నమస్కారం పెడతాను.ఎమ్మెల్యేల పని తీరు ప్రతి వారం విశ్లేషిస్తూనే ఉన్నాను. కార్యకర్తలకు, నాకు కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా ఉండేందుకు పార్టీలో కూడా టెక్నాలజీని వినియోగిస్తున్నాం.ప్రజలకు సంక్షేమం చేస్తామని ఇంటింటికి వెళ్లి చెప్పాం... ఆ సంక్షేమాన్ని అమలు చేస్తున్నప్పుడు కూడా ఇంటింటికి వెళ్లాలి. కూటమిలోని పార్టీలతో కలిసి పని చేయాలి నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

# టీటీడీ ఈఓ అనిల్ కుమార్ బదిలీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** జీవో నెం.191 ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీపై వెళ్తున్న అనిల్ కుమార్ సింఘాల్ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరికి ఆదివారం సాయంత్రం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు అప్పగించారు. అంతకుముందు అనిల్ కుమార్ సింఘాల్ దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీచైర్మన్ బీఆర్ నాయుడు శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# వైభవంగా పౌర్ణమి గరుడసేవ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఆదివారం రాత్రి మాఘ శుద్ధ పౌర్ణమి గరుడసేవ అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.

**గరుడ వాహనం -సర్వపాప ప్రాయశ్చిత్తం...** పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబు



తున్నాడు. ఈ వాహనసేవలో తిరుమల చిన్న జీయర్ స్వామి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి టీటీడీ అధికారులు పాల్గొన్నారు.





# వేడుకగా శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి

(మొదటిపేజీ తరువాయి)

శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. తీర్థం వద్ద టీటీడీ వైద్య విభాగం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి భక్తులకు మందులు పంపిణీ చేశారు. టీటీడీ ఇంజినీరింగ్, అటవీ విభాగాల ఆధ్వర్యంలో మార్గమధ్యంలో పలుచోట్ల భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా నడక మార్గాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గత ఏడాది 2000 మందికి పైగా భక్తులు దర్శిస్తే ఈ ఏడాది 5000 మందికి పైగా భక్తులు తీర్థ స్నానం చేశారు.











# స్వర్ణముఖి నదిలో ఆగమోక్తంగా త్రిశూల స్నానం

(మొదటిపేజీ తరువాయి)

నదిలో స్నానం చేయించారు. మాఘ స్నానం నదిపుష్కర విశేషాలను భక్తులకు అర్చకులు వివరించారు. వేలాది మంది భక్తులు స్వర్ణముఖి నదిలో పవిత్ర పుణ్య స్నానాలు చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఉత్సవ మూర్తులు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు కోలా వైశాలి, కొమ్మనబోయిన రజిని, రాఘవయ్య, గోపీనాథ్, శైలజ, ఆలయ కార్యనిర్వహణాధికారి టీ.బాపిరెడ్డి దంపతులు, డిఇఓ కృష్ణారెడ్డి దంపతులు, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహారావు, శ్రీకాళహస్తి పట్టణ సిఐ ప్రకాష్, ఆలయ వేద పండితులు అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.







జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116